పెన్ పవర్
ప్రకాశం






# పాతోడితో.. కొత్తోళ్ళ కుమ్మక్కు..!

## ఆగని పాతాయన రేషన్ దందా

## రేషన్ బియ్యం అమ్ముకో జేబు నింపుకో

## పేదోడి బియ్యానికి పాలిష్ -పాతోడితో ..కొత్తోళ్ళు కుమ్మక్కు?

## రేషన్ దందాపై దాడులు దాడులు శూన్యం

## మామూళ్ళ మత్తులో మునిగి తేలుతున్న సంబంధిత అధికారులు.!

**పీసీపల్లి పెన్ పవర్ మార్చి 13**


రేషన్ బియ్యం దందాకు కొత్తోళ్ళు వచ్చారు. ఆ వచ్చిన వాళ్ళు పాతోడితో కుమ్మక్కయ్యారు. ఇంకేముంది పాత ఆయనకి ఎక్కడా లేని ఆనందం.. తన అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేసేవారు లేరని కొత్తగా వచ్చిన వాళ్లకు కూడా తన అవసరమని తెలుసుకున్నాడు . వాళ్లు వీళ్లు కలిసి కొత్త దందాకు తెర లేపారు. దీంతో ఉన్నోడిని కొట్టు పేదోడికి పెట్టు అన్న సామెతను రేషన్ బియ్యం అక్రమార్కులు దీని అర్థాన్ని మార్చేసి పేదవాడి కడుపు కొట్టి ఉన్నోడికి అమ్ముకో జేబు నింపుకో అనే విధంగా మార్చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కిలో ఒక రూపాయి బియ్యం నియోజకవర్గంలోని పీసీ పల్లి మండలానికి చెందిన (పాతాయన) ఒకరు కార్డుదారుల వద్దనే రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఓ చోట నిల్వ ఉంచి రాత్రి వేళల్లో లారీల సహాయంతో జిల్లాలు రాష్ట్రాలు దాటిస్తూ లక్షలు రూపాయలు రేషన్ బియ్యాన్ని దందా చేస్తున్నారు. అక్కడ ఆ బియ్యాన్ని పాలిష్ పట్టించి అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. పేదలకు ఇచ్చే రేషన్ బియ్యాన్ని ఆదాయ వనరుగా మార్చుకుని అక్రమార్కులు తమ జేబులు నింపుకుంటున్నారని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఈ తతంగమంతా మళ్ళీ పాతాయనే కీలక పాత్ర పోషించి దందాకు మళ్ళీ తెర లేపారని కొందరు వ్యక్తులు చెప్పుకోవడం విశేషం. ఈ రేషన్ బియ్యం దందాను నియంత్రించడంలో ఎన్ఫోర్స్ మెంట్, రెవిన్యూ యంత్రాంగం పూర్తిగా విఫలం చెందిందని చెప్పాలి. కనిగిరి నియోజకవర్గం లోని కొత్తగా దందాకు దిగిన కొందరు డీలర్లు పీసీ పల్లి మండలానికి చెందిన ఈ పాతాయనతో కుమ్మక్కై పేదల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తూ పట్టణాలు, పల్లెటూర్లలోని కొన్ని రైస్ మిల్లులకు, అదేవిధంగా గ్రామాల్లో స్టాక్ పాయింట్లకు, తరలించి రేషన్ బియ్యాన్ని జిల్లాలో రాష్ట్రాలు దాటిస్తున్నారు. ఈవిధంగా జిల్లాలు రాష్ట్రాలు దాటించిన రేషన్ బియ్యాన్ని అక్కడ కొందరు అక్రమార్కులు పాలిష్ పట్టించి ఆకర్షణీయమైన బస్తాలలో వివిధ రకాల బ్రాండ్లతో మార్కెట్లోకి విడుదల చేసి అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకునే అక్రమ వ్యాపారులు అధికంగా ఉన్నారు. ఇది ఏమీ తెలియదని వినియోగదారులు వివిధ రకాల బ్రాండ్ కలిగిన బియ్యాన్ని కొనుగోలు చేసి మోసపోతున్నారు. ఇదంతా అధికారులకు తెలిసినా, అక్రమ వ్యాపారులు, మిల్లర్లు ఇచ్చే మామూళ్ళకు కక్కుర్తిపడి చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఈపాస్ మిషన్లు వచ్చిన తర్వాత కొంతమేర బియ్యం అక్రమ రవాణా తగ్గినా, ఈ మధ్యకాలంలో కొత్త మార్గాల ద్వారా నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పి సి పల్లి మండలానికి చెందిన అక్రమార్కులు రేషన్ బియ్యాన్ని డీలర్ల వద్ద సేకరించి, రైస్ మిల్ కు తరలించడంతో కేంద్ర ర రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న బియ్యం దళారిపాలౌవుతుంది. మండలాల్లో కొంతమంది డీలర్లు రెండు లేదా మూడు రోజుల వరకే బియ్యాన్ని ప్రజలకు అందజేసి తర్వాత అయిపోయాయి అంటూ, లేదా వచ్చే నెలలో ఇస్తామంటూ షాపులు మూసి వేసి మిగిలిన రేషన్ బియ్యాన్ని అమ్ముకొని సోము చేసుకోవటం రేషన్ డీలర్లకు పొరపాటుగా మారింది.

**వేలు పెట్టు డబ్బు పట్టు**

డీలర్లు పేదలకు అందించాల్సిన బియ్యాన్ని రెండు మూడు రోజులు మాత్రమే పంపిణీ చేసి తర్వాత వచ్చే వినియోగదారులకు రేషన్ బియ్యం అయిపోయాయని చెబుతూ వేలు పెట్టు.. డబ్బు పట్టు... లేదంటే వచ్చే నెలలో ఇస్తామంటూ మాయమాటలు చెబుతున్నారు . దీంతో కొందరు లబ్దిదారులు చేసేదేమీ లేక డబ్బు వెనుదిరిగి పోతున్నారు. గతంలో పీసి పల్లి మండలంలోని నేరేడుపల్లి, పెద అలవలపాడు, లో ఎన్ ఫోర్స్ మెంట్, విజిలెన్స్ అధికారులు రేషన్ షాపుల పై దాడులు నిర్వహించి ఉండాల్సిన నిల్వల కన్నా అధిక సంఖ్యలో రేషన్ బియ్యం ఉండటం గమనించి అధికారులు కేసులు రాసిన సంఘటన ఇందుకు నిదర్శనం. పేదలకు అందాల్సిన రూపాయి బియ్యాన్ని డీలర్లు, రేషన్ దొంగలు, అక్రమార్కులు పందికొక్కుల్లా తింటూ సొమ్ము చేసుకుంటున్నారు.

**నామమాత్రంగా మారినా అధికారుల చర్యలు**

ఇంతకు ముందు పలు పత్రికల్లో రేషన్ బియ్యం పై కథనాలు వచ్చినప్పటికీ సంబంధిత అధికారులకు మాత్రం చీమ కుట్టినట్లు కూడా అనిపించకపోవడం విడ్డూరం. ఈ తతంగం మొత్తం సంబంధిత అధికారులకు తెలిసి జరుగుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులకు నెలనెలా అక్రమార్కులు మామూళ్లు ముట్ట చెబుతుండడంతో, అక్రమార్కులపై, రేషన్ డీలర్ల పై చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. ఇకనైనా అధికారులు తగు చర్యలు తీసుకొని పేదవాడికి అందాల్సిన బియ్యాన్ని దోచుకుంటున్న అక్రమార్కులను, రేషన్ డీలర్లు పై కొంచెం అటు పాతాయన పారేసాన్ పై దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఇకనైనా అధికారులు రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటారో... లేదో... వేచి చూడాల్సిందే..



## యర్రగొండపాలెం తహశీల్దారు కార్యలయానికి

# వీడని అవినీతి గ్రహణం


- వరుస సస్పెండ్లు,మితిమీరిన అవినీతి ఆరోపణలు
- కూటమి ప్రభుత్వం వచ్చాక అయిదు మంది తహశీల్దార్లుగా పెత్తనం
- సర్వేయర్లు,విఆర్ ఓ లే కీలక సూత్రదారులంటు విమర్శలు
- నియోజకవర్గ కేంద్రంలో తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టేందుకు
- వెనుకాడుతున్న అధికారులు,పట్టించుకోని జిల్లా యంత్రాంగం
- ప్రతి పనికి పైసా వసూల్ ,ప్రతి అధికారికి లంచాలు ఇచ్చి లబోదిబో మంటున్న ప్రజలు

**ఆర్ సి ఇన్ చార్జి యర్రగొండ పాలెం పెన్ పవర్ మార్చి 14**

నియోజకవర్గ కేంద్రమైన యర్రగొండపాలెం తహశీల్దారు కార్యలయం అవినీతి ఆరోపణలు ఎదుర్కోంటు ,అధికారుల సస్పెండ్ల పర్వంతో రాష్ట్ర వ్యాపితంగా ప్రాచుర్యంలోకి వచ్చింది.ఇప్పటికే ఓ తహశీల్దారు ,సర్వేయర్ ,వి ఆర్ ఓలు గతనెలలో సస్పెండ్ వేటుకు గురికాగ ,తాజాగా మరో సర్వేయర్ సస్పెండ్ కావడంతొ తహశీల్దారు కార్యలయం అవినీతికి అడ్డాగా పేరోందిన విషయం చర్చాంశనీయంగా మారింది.ప్రభుత్వాలు మారిన యర్రగోండపాలెం తహశీల్దారు కార్యలయ సిబ్బంది తీరు మారకపోవడంతొ జిల్లా అధికారులపై కూడా విమర్శలు తలెత్తుతున్నాయి.గతంలోను ఓ తహశీల్దారు అప్పటి మంత్రి అండదండలతొ రెచ్చిపోయి అడ్డదిడ్డంగా ఆన్ లైన్లు చేసి పట్టణంలో ఓ వైశ్యుడి హత్యకు పరోక్ష కారణంగా మిగిలారు.ఆతర్వాత ఏకంగా ఏసిబి అధికారులు తహశీల్దారు కార్యలయంపై దాడిచేసి ఇరువురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదుచేయడం తెలిసిందే,ఈ క్రమంలొ ఏసిబి ఆధికారులపైన దాడి యత్నం జరిగింది.

**కూటమి ప్రభుత్వంలో అయిదు మంది ఆధికారులు...:** కూటమి ప్రభుత్వం కోలువు తీరాక ఇప్పటివరకు అయిదు మంది అధికారులు తహశీల్దార్లుగా పచ్చపెన్ను పట్టుకొని అడ్డదిడ్డంగా ఆన్ లైన్లు చేయడం ,ఆపై సస్పెండ్లు ,షోకేజ్ నోటిసులు అందుకోవడం పరిపాటిగా మారింది.తహశీల్దారుగా బాద్యతలు చేపట్టిన అధికారి పట్టుమని నెలరోజులు కూడా ఉండకపోవడంతొ ,ఇన్ చార్జ్ తహశీల్దార్లను జిల్లా యంత్రాంగం నియమించడంతొ మండల ప్రజలు లబోదిబో మంటున్నారు.యర్రగోండపాలెం తహశీల్దారు కార్యలయ పనితీరు చూస్తే ఇదేదో ప్రవేటు కంపెని పద్దతిలా నెలకు ఒకరు మారడం తంతుగా మారింది.

**ప్రక్షాళన చేసేదెవరు,పర్మినెంట్ తహశీల్దారు వచ్చేదెప్పుడు...:** అవినీతి ఆరోపణలకు అడ్డాగా మారిన తహశీల్దారు కార్యలయ పనితీరును చూస్తే, నిత్యం కార్యలయ ప్రాంగణంలో లంచాలు తీసుకున్న అధికారులపై మాటల యుద్ధం సెన్సార్ కు అందని విధంగా జరుగుతూనే ఉంది.ఇటివల ఓ రైతు మీరు అధికారుల ,వీధి రౌడిలా అని ఆగ్రహం వ్యక్తం చేయడం,గుర్రపుశాల ఇలాఖాలోని భూమి ఆన్ లైన్ విషయంలో ఓ మహిళ కన్నీరు పర్వంతమై మావోయిస్టు అన్నలుంటే బాగుండు వీరిసంగతి తేల్చేవారు అని చెప్పాడం,విద్యార్ధుల సర్టిఫికేట్ల విషయంలో కక్కుర్తిగా అయిదువందలు వసూలు చేయడంతొ విధ్యార్ధులు ఆ విఆర్ ఓలకు సంతానంలేదా అని విమర్శించడం చూస్తుంటే, యర్రగోండపాలెం తహశీల్దారు



కార్యలయంలో అవినీతి ఏ స్దాయిలో జరుగుతుందో అర్దం అవుతుంది.

**అధికారుల స్దానికత్వమే ..అవినీతికి కారణం...:** తహశీల్దారు కార్యలయంలో గత ఆరు సంవత్సరాల నుండి తిష్టవేసిన అధికారులు,స్దానిక మండలం కావడంతొ అవినీతికి ప్రధాన కారణం.విచ్చలవిడిగా అవినీతికి పాల్పడి, గ్రామాలు మారుతు మండలంలో తిష్టవేసి అవినీతికి పాల్పడుతున్నారనేది ప్రధాన విమర్శ.కార్యలయమే ప్రధాన అడ్డాగా మార్చుకున్న అధికారులు మండలంలొనే అదలొ బదలో అన్నట్లుగా మారుతు చక్రం తిప్పుతున్నారు.

**భాధితులు వందల్లొ,లంచాలు లక్షల్లో...:** స్దానిక తహశీల్దారు కార్యలయంలొ వివిధ పనుల కోసం మండలంలోని అనేక గ్రామాల ప్రజలు, బాధితులు, వందల్లో ఉంటే .వారు ఇచ్చిన ముడుపులు లక్షల్లో ఉన్నాయనేది బహిరంగ రహస్యం. భూముల రిసర్వే చేసేందుకు గొలుసులు పట్టుకున్న సర్వేయర్లు భారిగా ముడుపులు తీసుకుంటే,సంభందిత సంతకాలు పెట్టేందుకు విఆర్ ఓలు కూడా జేబులు నింపుకున్నారనేది విమర్శ. నీకు ఫలాన పొలం ఆన్ లైన్ చేస్తానని నమ్మబలికి అమయాకులైన గ్రామీణ రైతుల నుండి లక్షల్లొ ముడుపులు తీసుకున్న విషయం చర్చకు వచ్చింది.గత తహశీల్దారుకు మధ్యవర్తిగా ఉన్న ఓ వి ఆర్ ఓ ఫైలుకు ఇంతని వసూలు చేయడం ,పనికాకపోవడంతొ కాకమ్మ కథలు చెప్పడంతొ వివాదస్పదంగా మారింది. ఇప్పటికైన జిల్లా యంత్రాంగం శాశ్వత తహశీల్దారును నియమించి లంచాల బాగోవతం నడుపుతున్న క్రింది స్దాయి అధికారులకు చెక్ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎన్డీయే కృషి

- ఉపాధ్యాయుల మద్దతు మరువలేనిది.
- నియోజకవర్గంలోనూ , రాష్ట్రంలోనూ ఎన్డీయే గెలుపు ఉద్యోగులకే అంకితం.
- గత వైసీపీ పాలనలోఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం.
- ప్రాంతీయ విద్యా సదస్సులో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 14**

విద్యారంగం అభివృద్ధి ఎన్డీఏ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, అట్లే ఉద్యోగుల , ఉపాధ్యాయుల, సమస్యల పరిస్కారానికి కృషి చేస్తుందని గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు గత వైకాపా ప్రభుత్వం ఉద్యోగుల, ఉపాధ్యాయుల పట్ల అగౌరపరిచేలా ప్రవర్తించి అనేక ఇబ్బందులకు గురిచేసింది ఆరోపించారు, అయితే ఉద్యోగ ,ఉపాధ్యాయులు సంఘటితంగా పోరాడి వైకాపా కు ప్రతిపక్ష హోదాకూడా లేకుండా ఇంటికి పంపారని ముత్తుముల పేర్కొన్నారు. ఉద్యోగుల , ఉపాధ్యాయులకే తన విజయాన్ని అంకితం అన్నారు. మీ సమస్యల పరిస్కారానికి తన వంతు కృషి చేస్తానని , సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అశోక్ హామీఇచ్చారు. శుక్రవారం గిద్దలూరు పట్టణంలోని శ్రీ సీతారామ ఫంక్షన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంతీయ విద్యా సదస్సులో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గోన్నారు.. ఈ సందర్బంగా జిల్లా, నియోజకవర్గ ఎపిటీఎఫ్ నాయకులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు . ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో ఉపాధ్యాయులను, ప్రభుత్వ ఉద్యోగులను నట్టేట ముంచారని, ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానిదే విమర్శించారు. విద్యా విలీనం పేరుతో గ్రామాల్లోని చిన్నారులకు విద్యను దూరం చేశారని, కరోనా సమయంలో ఉపాధ్యాయులను ప్రభుత్వ మద్యం షాపుల వద్ద నియమించి వారిని అగౌరవ పరిచారని, వైసీపీ పాలకుల అరాచక పాలనకు విసుగెత్తిన ప్రభుత్వ ఉద్యోగులు సంఘటీతంగా పోరాడి 2024 ఎన్నికల్లో వైసీపీ పాలకులను ఇంటికి సాగనంపారనివిమర్శించారు, రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ ఎన్డీయే కూటమి విజయంలో ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులదే ప్రధాన పాత్ర అని, వారందరి మద్దతు మరువలేనిదని, ఎన్డీయే కూటమి గెలుపు వారందరికీ అంకితం అన్నారు.. గిద్దలూరు నియోజకవర్గంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, గత పాలనలో జరిగిన నష్టాలను అధిగమిస్తామని, విద్యారంగాన్ని ముందంజలో నడిపేందుకు కృషి చేస్తామన్నారు.. సభ అనంతరం ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన అశోక్ రెడ్డి ని ప్రభుత్వ ఉద్యోగులు ఘణంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ ఎపిటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.








## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణలో ఎమ్మెల్యే బి.యన్ విజయ్ కుమార్‌కి అవమానం



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 14**

ప్రకాశం జిల్లా ఒంగోలులోని కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ శిలాఫలకం పై సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయకుమార్ పేరు లేకపోవటం పలువురిని ఆశ్చర్య పరిచింది. ఆహ్వాన పత్రికలో ఆయన పేరును ప్రచురించిన ఆహ్వానితులు.. శిలాఫలకం మీద ఆయన పేరును ముద్రించకపోవడం పై పలు దళిత సంఘాల నాయకులు తప్పుపడుతున్నారు. అనుకోకుండా జరిగిన పొరపాటున లేక కావాలని చేసిన పనేనా అని పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యతో ఖిన్నులైన ఎమ్మెల్యే విజయకుమార్ సభలో పాల్గొనకుండానే వెనుదిరిగారు. దళిత ఎమ్మెల్యే కు జరిగిన అవమానం పై దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

## నూతన వరుడుని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 14**

సిఎస్ పురం మండలం లోని రేగులచెలుక గ్రామానికి చెందిన పాడె పెంచలయ్య కుమారుడు హరినారాయణ వివాహ వేడుక గురువారం రాత్రి జరిగింది. ఈ వివాహ వేడుక లో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పాల్గొని నూతన వరుడు హరినారాయణని ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన.. మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 14**

సిఎస్ పురం గ్రామానికి చెందిన రేనాటి వెంకటేశ్వర్లు కుమారుడు సుభాష్ వివాహం ఇటీవల జరిగింది . గురువారం రాత్రి కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు వారి నివాస గృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.

## వైభవంగా రోళ్ళ శ్రీను కుమార్తె వివాహ వేడుకలు

**పొదిలి, పెన్ పవర్ మార్చి 14**

పొదిలి పంచాయితీ మాజీ వార్డు సభ్యులు, పొదిలి నిర్మామహేశ్వర స్వామి పాలకమండలి సభ్యులు రోళ్ళా శ్రీనివాసులు, సత్య నాగమణి ల ఏకైక కుమార్తె డెంటల్ డాక్టర్ భవ్య అక్షిత, నవీన్ కుమార్ వివాహ వేడుకలు శుక్రవారం నాడు ఘనంగా జరిగాయి దర్శి పట్టణంలోని శ్రీనివాస పద్మావతి కళ్యాణమండపం లో వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా, అట్టహాసంగా నిర్వహించారు ఈ వివాహ కార్యక్రమంలో పలువురు నాయకులు, జర్నలిస్టులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.



# పార్టీని బలోపేతం చేస్తాం

### నగర జనసేన కార్పొరేటర్లు

### ఘనంగా పార్టీ ఆవిర్భావ వేడుకలు

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 14**

మాజీ మంత్రి జనసేన పార్టీ సీనియర్ నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలో పార్టీ ని మరింత బలోపేతం చేస్తామని ఒంగోలు కార్పొరేషన్ లోని ఆపార్టీ కార్పొరేటర్లు హామీ ఇచ్చారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలు లో ఆపార్టీ కార్పొరేటర్లు, నాయకులు, వీర మహిళలు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బొమ్మరిల్లు లో కేక్ కటచేసి పరస్పర అభినందనలు తెలుపుకున్నారు. అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు తొలుత పార్టీ వ్యవస్థాపకులు, పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలినేని నేత్రుత్వం లొ పార్టీ ని జిల్లా వ్యాప్తంగా మరింత బలోపేతం చేస్తామని పునరుద్ఘాటించారు. పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకొని వెళ్తామని పేర్కొన్నారు. గత పుష్కర కాలంగా మంచి ఆశయంతో పార్టీ ని నడిపి నేడు అద్భుతమైన విజయం సాధించారని



కొనియాడారు. ఇంతటితో ఆగకుండా పార్టీ ని ఇంకా ఉన్నత స్థితికి చేర్చేందుకు సైనికులుగా కష్టపడతామని అన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న బాలినేని లాంటి నాయకులు నేడు జనసేన పార్టీ లొ ఉన్నారని, వారి అనుభవం పార్టీ మరింత బలోపేతం చేసేందుకు ఎంతో ఉపయుక్తం అవుతుందని తెలిపారు. నేడు కూటమి లో ఉన్నందున అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు అందరితో కలసి పనిచేస్తామని పేర్కొన్నారు. ఎటువంటి భేషజాలకు తావు



ఉండదన్నారు.ఈ కార్యక్రమం లొ నగర డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు, కార్పొరేటర్లు ఈదర సురేష్ బాబు, యనమదల నాగరాజు, గోపాలరెడ్డి,లక్ష్మి కోటేశ్వరమ్మ, తాడి కృష్ణలత,నీలం సరోజ, ఎందేటి పద్మ, పార్టీ నాయకులు గోలి తిరుపతి రావు, అజీస్, తాతపూడి కరుణాకర్, బండారు శేషగిరి, నాగరాజు, కుంచాల శ్రీనివాసరావు, మహేష్,తన్నీరు నాగేశ్వరరావు, గండు మధు, నీలంరాజురాఘువ, ఎందేటి రంగారావు,వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో విద్యా సదస్సు

### భారీగా బయలుదేరిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు





**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 14**



ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ఉపాధ్యాయుల పాత్ర అనే అంశంపై గిద్దలూరులో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన విద్యా సదస్సు కు సి యస్ పురం మండలం నుంచి దాదాపు 40 మందికి పైగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు 7 వాహనాలలో విస్తృతంగా తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ సి యస్ పురం మండల శాఖ ప్రధాన కార్యదర్శి జె యస్ ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ , ఏపీటీఎఫ్ నాయకులు కమ్మనేతి వేంకటేశ్వర్లు, జి రామకృష్ణ, జి మల్లికార్జున రాజు, దుడ్డు పున్నమ్మ, ఎలిజబెత్ , దారా మహేశ్వరి , తోట మమత, సౌజన్య, అనుషా రాణి, జి పుల్లయ్య , బత్తుల రవీంద్ర, బి చిన్న నారాయణ, కె చెన్నయ్య, డి సుబ్బరాయుడు, కె రామ సుబ్బారావు, బి శివప్రసాదాచారి, బి శ్రీనివాసులు, ఎలికా శ్రీనివాసులు, కొట్టే రవీంద్ర, ఇండ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. విద్యారంగం ఎదుర్కొంటున్న పలు సవాళ్లను ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో నిర్వహించవలసిన పాత్రను ఏపీటీఎఫ్ అందించిన ఉద్యమ స్ఫూర్తిని ఉద్యమ చరిత్రను నేటితరం ఉపాధ్యాయులకు తెలియపరచి చైతన్యపరిచే విధంగా ఈ విద్యా సదస్సు నిర్వహణ జరిగినట్లు వారు తెలియజేశారు.

## 1998 ఎం.టీ.ఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలి



**గిద్దలూరు, పెన్ పవర్ మార్చి 14**

ఏపీటీఎఫ్ ప్రాంతీయ విద్యా సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డిని 1998 డీఎస్సీ ఎంటీఎస్ ఉపాధ్యాయులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంటీఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయడానికి కృషి చేయాలని, వయోపరిమితిని 62 సంవత్సరాలకు పెంచాలని, 12 నెలల వేతనం మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు . స్పందించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే ఏంటిఎస్ ల సమస్యలను ప్రధాన డిమాండ్లను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకుని వెళ్తానని, రెగ్యులర్ కోసము, 62 సంవత్సరాల వయోపరిమితి పెంపు, 12 నెలల వేతనం మంజూరుకు తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చారు .అనంతరం ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో 40 మంది ఎంటీఎస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు మార్తల బాల్ రెడ్డి గిద్దలూరు నియోజకవర్గ 1998 డీఎస్సీ ఎంటీఎస్ ఉపాధ్యాయ సం అధ్యక్షులు మొఘల్ ఖాజాబేగ్ , రఘువీర్, నాయకులు అబ్దుల్ మజీద్, రమణారెడ్డి, కేశవరెడ్డి, వెంకటరెడ్డి, ఇస్మాయిల్ , రమణ, అంబటి శ్రీనివాసరెడ్డి ,ప్రసాద్ రెడ్డి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు దీటుగా ప్రభుత్వ విద్య

### కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత

### నల్లమడుగుల పాఠశాల వీడ్కోలు సభలో వెంగయ్య వెల్లడి



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 14**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యనందిస్తున్నదని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) అన్నారు శుక్రవారం నల్లమడుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఘనముగా నిర్వహించారు ఈ వీడ్కోలు కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య) మండల టిడిపి నాయకులు బొబ్బూరి రమేష్, మండల క్లస్టర్ ఇన్చార్జి నాగిశెట్టి చిన్న మాలకొండయ్య , యూనిట్ ఇన్చార్జీలు బత్తుల వెంకటాద్రి, కోనంగి వెంకట కొండయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ అక్బర్, పసుపులేటి గురు కృష్ణ, నల్లమడుగుల టిడిపి నాయకులు గుర్రం నాగేశ్వరరావు గుర్రం చెంచయ్య, షేక్ ఖాజావలి, రాజేష్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ విద్యను అందించేందుకు ప్రభుత్వము కృషి చేస్తుందని మండలంలో పలు గ్రామాలలో ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు మోడల్ స్కూల్స్ ను ప్రభుత్వం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందన్నారు విద్యా రంగాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అలాగే పాఠశాలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించి విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. విద్యార్థులు పరీక్ష భయాన్ని విడనాడి పరీక్ష సమయంలో ఒత్తిడి కాకుండా నిర్భయంగా పరీక్షలు వ్రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి మీ పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మందపాయల తిరుమలనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

### తిరుణాల మహోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పూర్ణకుంభంతో ఆశీర్వచనాలు పలికిన వేద పండితులు

### ప్రజల హర్షద్వనాల మధ్య బండలాగుడు పందెం పోటీలను ప్రారంభించిన శాసనసభ్యులు





**కొమరోలు పెన్ పవర్ మార్చి 14**

కొమరోలు మండలం అల్లినగరం పంచాయతీలోని తిమ్మారెడ్డిపల్లి సమీపంలో కొండపై వెలసిన మందపాయల శ్రీదేవి భూదేవి సమిత తిరుమలనాథ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి కొమరోలు మండల టిడిపి సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి, కొమరోలు మండల శాఖ టిడిపి అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్, మండల కన్వీనర్ బిజ్జాల తిరుమలరెడ్డి తదితరులు ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మందపాయల తిరుమలనాథ స్వామి ఆలయంలో గత నాలుగు రోజులుగా తిరుణాల మహోత్సవాలు ఘనంగా జరిగాయి. శుక్రవారం తిరుమల సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ,పలువురు టిడిపి నేతలు కార్యకర్తలతో ఆలయాన్ని సందర్శించారు. ఆ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, తిరుణాల కమిటీ ప్రతినిధులు, తిమ్మారెడ్డిపల్లి గ్రామ పెద్దలు ,ప్రజలు గ్రామం వెలుపల మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. ఆ సందర్భంగా తరలివచ్చిన భక్త జన సందోహంతో కలిసి శాసనసభ్యులు టిడిపి నేతలు కొండపై వెలసిన ఆలయానికి చేరుకున్నారు. ఆ సందర్భంగా వేద పండితులు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డికి, మాజీ ఎంపిటిసి సభ్యులు ముత్తుముల సంజీవరెడ్డి తదితర నాయకులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఆ సందర్భంగా శాసనసభ్యులు అశోక రెడ్డి మాట్లాడుతూ మందపాయల తిరుమల నాథ స్వామి ఆశీస్సులు, చల్లని దీవెనలు ,కరుణాకటాక్షాలతో నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ,పాడిపంటలతో వర్ధిల్లాలని భగవంతున్ని ప్రార్థించినట్లుగా పేర్కొన్నారు. మందపాయల తిరుమల స్వామి ఆలయంలో తిరుణాల వేడుకలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని అంటూ వేడుకలు నిర్వహించిన కారణంగా పలు గ్రామాల ప్రజలందరూ ఒకచోటకు చేరి ఆనందోత్సవాలు పంచుకోవడంతోపాటు స్వామి వారి కృపకు పాత్రులు కావడం హర్షనీయమని తెలిపారు. పండుగలు, తిరునాళ్ల వలన ప్రజలలో దైవభక్తి, ఐక్యత పెరిగి సుఖ సంతోషాలు పంచుకునే అవకాశం కలుగుతుందని ఇది మంచి సాంప్రదాయమని పేర్కొన్నారు .ఆ సందర్భంగా వేద పండితులు అందించిన తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కొండ దిగువ భాగాన ఏర్పాటు చేసిన బండలాగుడు పందెం పోటీలను ఎమ్మెల్యే అశోక్ రెడ్డి భక్తుల హర్షద్వనాల మధ్య ప్రారంభించారు. ఆ కార్యక్రమంలో కొమరోలు వార్డ్ మెంబర్ షేక్ సుభాని , కొమరోలు మండలం తెలుగుదేశం పార్టీ నేతలు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# హోలీ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పీ














**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 14**

హోలీ పండుగలోని రంగులన్ని, సిబ్బంది కుటుంబాల్లో సంతోషాన్ని,ఆనందాన్ని నింపాలని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ ఆకాంక్షించారు. హోలీ పండుగ సందర్భంగా జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన హోలీ వేడుకల్లో జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులు, సిబ్బంది, పిల్లలతో కలిసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ తో కలిసి ఆనందోత్సవాలతో నృత్యాలు చేస్తూ సందడి చేశారు. పలువురూ సిబ్బంది ఎస్పీ కి రంగులు పూసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ సిబ్బంది, పిల్లలకు జిల్లా ఎస్పీ హోలీ శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, ఆర్ఐ రమణారెడ్డి, ఆర్ఎస్సైలు, సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

## పంచాయతీకి ట్రాక్టర్ మంజూరు

### ప్రారంభించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి





**పెన్ పవర్, కంభం మార్చి 14**

స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర 2025 లో భాగంగా కంభం మండలం తురిమెళ్ళ గ్రామపంచాయతీ కి ప్రభుత్వం టాక్టర్ మంజూరు చేయడం జరిగింది. శుక్రవారం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడమైనది. పంచాయతీ వారు మంచూరైన ట్రాక్టర్ పంచాయతీకి ఉపయోగపడే విధంగా వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం నందు సర్పంచ్ మాద .సుభద్ర మరియు మండల విస్తరణ అధికారి శ్రీమతి. బి .విజయలక్ష్మి గ్రామపంచాయతీ నాయకులు మాజీ సర్పంచ్ నారిశెట్టి .వీరమ్మ సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న మట్టి మల్ల కాశయ్య కుటుంబాన్ని పరామర్శించిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్

*నరాల సంబంధిత వ్యాధితో గత రెండు సంవత్సరాలుగా మంచాన్ని పరిమితమై ఉన్న కాశయ్య భార్య సుజాత.*

*బేల్దారి మేస్త్రి గా పనిచేస్తూ ప్రమాదవశాత్తు జారిపడి కాళ్లు విరిగి వికలాంగులుగా జీవిస్తున్న కాశయ్య.*

*ఇద్దరు కుమారులను చదివించుకొనుటకు కుటుంబాన్ని పోషించేందుకు ఆర్థిక సంస్థ లేక మానసిక అల్లాడుతున్న కాశయ్య కుటుంబం.*

*కాశయ్య దీన పరిస్థితిని పెన్ పవర్ వార్త కథనం ద్వారా తెలుసుకొని కుటుంబాన్ని పరామర్శించిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు.*

*తమవంతుగా ఆర్థిక సహాయం అందించగలమని భరోసా ఇచ్చిన శరత్ బాబు.*



**కొమరోలు పెన్ పవర్ మార్చి 14**

అనారోగ్యం తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న కొమరోలు మండలం కంకరవాని పల్లె గ్రామానికి చెందిన మట్టి మల్ల కాశయ్య సుజాతల కుటుంబాన్ని శుక్రవారం కొమరోలు మండలం బాధినేనిపల్లి గ్రామానికి చెందిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లుక్కు శరత్ బాబు ఆర్గనైజేషన్ సభ్యులు కారుమంచి పీరయ్య తో కలిసి పరామర్శించారు. కంకర వానపల్లి గ్రామానికి చెందిన మట్టి మల్ల కాశయ్య భార్య సుజాత నరాల సంబంధించిన వ్యాధితో బాధపడుతూ గత రెండు సంవత్సరాలుగా మంచానికి పరిమితమై జీవిస్తున్నది .ఆమె భర్త కాశయ్య హైదరాబాదులో బేల్దారి మేస్త్రిగా పనిచేస్తూ ప్రమాదవశాత్తు భవనం పై నుంచి జారి పడటంతో కాళ్లు విరిగాయి .దీనితో వైద్యులు ఆయనకు కాల్లలో రాడ్లు బిగించి చికిత్సలు చేశారు. దీనితో కాశయ్య కూడా వికలాంగునిగా జీవిస్తున్నాడు .కాశయ్య ,సుజాత దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య భర్తలు ఇద్దరూ అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబాన్ని పోషించటం, ఇద్దరు పిల్లలు చదివించుకోవడం వారికి ఇబ్బందిగా మారింది. ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న కుటుంబం ఆపన్న హస్తాల కోసం ఎదురుచూడ సాగింది. సదరు విషయాన్ని వివరిస్తూ పెన్ పవర్ దిన పత్రికలో ఇటీవల వార్తా కథనం వెలువడింది. సదరు వార్తా కసనానికి స్పందించిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లుక్కు శరత్ బాబు తమ సభ్యులు పీరయ్య తో కలిసి శుక్రవారం కంకర వాణి పల్లెకు వెళ్లి మట్టి మల్ల కాశయ్య, సుజాత కుటుంబాన్ని పరామర్శించారు .ఆ సందర్భంగా వారు తెలిపిన దీన పరిస్థితి, ఆర్థిక ఇబ్బందులు, మానసిక క్షోభను తెలుసుకున్న శరత్ బాబు మనసు ద్రవించి పోయింది. ఇలాంటి కష్టాలు పగ వాడికి కూడా రాకూడదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ద్వారా త్వరలో తమ వంతుగా తగు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామని శరత్ బాబు కాశయ్య సుజాతలకు తెలిపారు. దీనితో ఆ దంపతులు దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు శరత్ బాబుకు కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికే కొమరోలు, గిద్దలూరు మండలాలలో దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అనేక సేవా కార్యక్రమాలను అమలు చేసి పేద నిరుపేదలు, వికలాంగులు, వృద్ధులు, అనాధలను తమ వంతుగా ఆదుకుంటూ వస్తున్నది. దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ వంటి మానవత్వం గల ఆపన్న హస్తాల కోసం కాశయ్య సుజాత కుటుంబం లాంటి అనేక కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి.

## ఘనముగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు







**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 14**

జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు సమ్మన తిరుపతి ఆధ్వర్యంలో ఘనముగా జరుపుకున్నారు చంద్రశేఖరపురం మండల జనసేన పార్టీ నాయకులు బెంగళూరులో స్థిరపడి బెంగళూరులోని బెల్లందుర్ లో ఏర్పాటుచేసిన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం నకు ముఖ్యఅతిథిగా సమ్మన రమణయ్య పాల్గొని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు స్నేహితులు బంధుమిత్రులతో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం జనసేన పార్టీ పనిచేస్తుందన్నారు జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి జన సైనికులు ప్రాణాలు పణముగా పెట్టి ఎన్నికలలో 100% స్ట్రైక్ రేటుతో విజయం సాధించిందని అన్నారు మా అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు, గ్రామాలలో రోడ్లు, గ్రామాలలో త్రాగునీటి వసతులు శరవేగంగా చేస్తూ గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందున్నాడన్నారు పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో జనసైనికులు అందరము కలిసి పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయుటకు కృషి చేస్తామని తెలిపారు అనంతరం కేక్ కట్ చేసి పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు స్నేహితులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలను ఏకికృతం చేసే పండగ



**పొన్నలూరు పెన్ పవర్ మార్చి 14**

మండలంలోని ప్రతి గ్రామంలో చిన్నపిల్లలు పెద్దలు శుక్రవారం ఘనంగా హోలీ పండగ నిర్వహించుకున్నారు. మండల కేంద్రములో జరిగిన హోలీ కార్యక్రమంలో ముదివర్తి వెంకట చలపతిరావు మాట్లాడుతూ హోలీ అనేది వసంత రుతువును స్వాగతించే పండుగ. శీతాకాలపు నీలిమంటలు తొలగిపోయే రోజు. చెడుపై మంచి గెలిచిన సందర్భంగా ప్రత్యేకంగా మనము ఈ పండుగను నిర్వహించుకుంటాము. హోలీకి ఒకరోజు ముందే హోలీకా దహన్ చేస్తారు. అంటే చెడును అగ్నిలో వేసి కాల్చేస్తారు. భారతదేశంలోని ఉత్తర భారతం లో హోళికా దహన్ చాలా పెద్దగా నిర్వహించుకుంటారు. మన వైపు హోలీ పండుగను రంగుల చల్లుకోవడం ద్వారా నిర్వహించుకుంటాం. ప్రకృతిలో ఆనందకరమైన మార్పు, ఇవన్నీ మనకు రంగుల కలయిక వలె ఉత్సాహాన్నివ్వాలనీ, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడంలో మన సమాజం యొక్క సమర్థతను పెంచుకొనేందుకు అన్ని వర్గాల ప్రజలను కలిపి ఏకీకృతం చేసే పండుగే హోలీ పండుగ అని అన్నారు. కుల, వర్గ భేధ భావాలను బాల్యం నుంచే తొలగించేందుకు ఆర్ ఎస్ ఎస్ ప్రయత్నం చేస్తుంది. అని ఆయన అన్నారు.

# విశాఖ ఉక్కు ను కాపాడుకుందాం

## - వామపక్ష, కార్మిక సంఘాల నాయకుల పిలుపు

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 14**

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయరాదని, ఒంగోలు ఆర్టీసీ డిపో సెంటర్లో వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా జరిగినది.ఈ ధర్నాకు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం సుబ్బారావు అధ్యక్షత వహించారు.ధర్నాను ఉద్దేశించి ముందుగా సిపిఐ జిల్లా కార్యదర్శి యం.యల్. నారాయణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటుపరం చేయడానికి పావులు కదుపుతున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం 15 వేల కోట్లు కేటాయించి సదరు డబ్బును ఫ్యాక్టరీ అవసరాలకు ఉపయోగించుకోకుండా అప్పులు తీర్చడానికి మాత్రమే వాడుకోవాలని ఆంక్షలు పెట్టడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లోకేష్ బాబు ఎన్నికల సమయంలో ఉక్కు ఫ్యాక్టరీని పరిరక్షిస్తామని ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి కేవలం




సెంటిమెంటులతో పని జరగదని నష్టాలు భరించలేని స్థాయిలో ఉంటే కష్టమని చెప్పడాన్ని తప్పుపట్టారు. సిపిఐఎం జిల్లా ప్రధాన కార్యదర్శి యస్.కె.మాబు మాట్లాడుతూ ఉక్కు ఫ్యాక్టరీని సాధించడానికి ఈ రాష్ట్ర ప్రజానీకం అనేక త్యాగాలు చేసిందని 32 మంది బలిదానాలతో అది సాధించబడిందని అన్నారు. అంతటి చరిత్ర కలిగిన ఉక్కు ఫ్యాక్టరీని పరిరక్షించుకోవడానికి కేవలం కార్మికులు లేదా ప్రజాసంఘాలు పార్టీలు మాత్రమే ఉద్యమిస్తే చాలదని దీనిని ప్రజా ఉద్యమంగా భావించి ప్రజలంతా ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఏఐఎఫ్ టి యు జిల్లా నాయకులు ఎమ్. యస్. సాయి మాట్లాడుతూ ఉక్కు ఫ్యాక్టరీకి సొంత గనులు కేటాయించనిదే బ్రతికి బట్టకట్టదని కేంద్ర ప్రభుత్వం ఎలాగైనా ప్రైవేట్ పరం చేసి తీరాలని కంకణం కట్టుకున్నదని తెలిపారు ఐ.ఫ్.టి.యు రాష్ట్ర నాయకులు మోహన్ మాట్లాడుతూ దాదాపు మూడు లక్షల విలువైన ఫ్యాక్టరీని కారు చౌకగా అమ్మేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రపన్నిన్దని ప్రజా పోరాటం ద్వారానే ఫ్యాక్టరీని రక్షించుకోగలమని తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా నాయకులు శ్రీరామ శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు.ఈ ధర్నాలో సిపిఐ నాయకులు ఆర్.వెంకట్రావు, కే.వీరారెడ్డి, ఆర.రామకృష్ణ,యం. ఎ.సలార్, శ్రీరామ్ శ్రీనివాస్, ఆర్.లక్ష్మి, టి.ప్రభాకర్, సిపిఎం నాయకులు జి రమేష్, గుంటపల్లి శ్రీనివాసులు, చీకటి శ్రీనివాసులు, ఏ.ఐ.ఎఫ్.టి.యు లలిత కుమారి వివిధ ప్రజాసంఘాల,కార్మికసంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కొనకనమిట్ల పెన్ పవర్ మార్చి 14**

కొనకనమెట్ల మండలం నాగరాజు కుంట గ్రామంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కందులు, శనగలు, మినుములు కొనుగోలు కేంద్రం శుక్రవారం ప్రారంభించారు.ప్రభుత్వ మద్దతు ధర కందులు రూ.7550,శనగలు రూ.5650,మినుము రూ.7400 క్వింటాకు మద్దతు ధర రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలియజేశారు. రైతులందరూ రైతు సేవ కేంద్రం నందు నమోదు చేయించుకుని రైతులు తాము పండించిన పంటను కొనుగోలు కేంద్రం వద్దకు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి ప్రసన్న రంగ లక్ష్మి, రైతు సేవ కేంద్రాల కేంద్రాల వ్యవసాయ సహాయకులు రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కార్యదర్శిగా ఉడుముల రామనారాయణరెడ్డి



**పొదిలి, పెన్ పవర్ మార్చి 14**

రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కార్యదర్శిగా పొదిలి పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఉడుముల రామనారాయణరెడ్డి నియమితులయ్యారు ఈ మేరకు రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు ఈ సందర్భంగా శుక్రవారం నాడు పొదిలిలో న్యాయవాది రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి, పదవి అప్పగించినందుకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, తనకు పదవి వచ్చేందుకు సహకరించిన జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ సిపి సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు, ఒంగోలు పార్లమెంటు వైఎస్సార్ సీపీ నాయకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కాపురం మాజీ శాసనసభ్యులు కుందూరు నాగార్జున రెడ్డి, కంభం మాజీ శాసనసభ్యులు ఉడుముల శ్రీనివాసులు రెడ్డి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా రామనారాయణరెడ్డి తెలియజేశారు.

## ప్రజలు పన్నులు సకాలంలో చెల్లించాలి

**పొదిలి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు**

**పొదిలి, పెన్ పవర్ మార్చి 13**

పొదిలి నగర పంచాయతీ పరిధిలోని ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించాలని పొదిలి మునిసిపల్ కమిషనర్ పి శ్రీనివాసులు కోరారు గురువారం నాడు ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ ఇంటి పన్నులు, నీటి పన్నులు చెల్లించే వారి సౌకర్యార్థం సెలవు దినాలు అయినా ఆదివారం, పండగ రోజుల్లో కూడా కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు నగర పంచాయతీ కార్యాలయంలోని క్యాష్ కౌంటర్ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు పనిచేస్తుందన్నారు అలాగే అనధికారికంగా ఉన్న కుళాయి కనెక్షన్లను తొలగించడం జరుగుతుందని, అందువల్ల అటువంటి కనెక్షన్లు ఉన్నవారు పంచాయతీ కార్యాలయంలో తగిన రుసుము చెల్లించి, రసీదు పొందడం ద్వారా తమ అనధికార కనెక్షన్లను క్రమబద్ధీకరణ చేసుకోవాలని కమిషనర్ శ్రీనివాసులు సూచించారు ప్రజలు తమ పన్నుల బకాయిలను సకాలంలో చెల్లించడం ద్వారా నగర పంచాయతీ నిర్వహణకు సహకరించాలని కమిషనర్ శ్రీనివాసులు కోరారు.




# అంబేద్కర్ స్ఫూర్తి తో ముందుకు

## - రాష్ట్ర మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

***- ప్రకాశం భవనం ఆవరణలో బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ***

***- పాల్గొన్న ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన రావు,బి.ఎన్.విజయకుమార్, నగర మేయర్ గంగాడ సుజాత***

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 14**









మానవతావాది, ప్రపంచ మేధావి డా. బి. ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి తో ప్రతి ఒక్కరూ ముందుకు పోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఒంగోలు ప్రకాశం భవనం ఆవరణలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డా. బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని శుక్రవారం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, ఒంగోలు, ఎస్.ఎన్ పాడు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు, బిఎన్ విజయ్ కుమార్, ఒంగోలు నగర పాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత లతో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ, మానవతావాది ప్రపంచ మేధావి డా. బి. ఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని కలెక్టరేట్ లో ఆవిష్కరించడం ఎంతో సంతోషదాయకమన్నారు. సొంతంగా, స్వచ్ఛంగా నిబద్దతతో మహనీయులు డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత సంఘం జిల్లా కమిటీ ఏర్పాటుచేయడం అభినందనీయం అని, వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మంత్రి తెలిపారు. రాజ్యాంగం ప్రకారం మన హక్కులకు స్ఫూర్తి కలిగించేలా కలెక్టరేట్ లో డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేయడం అభినందనీయమన్నారు. ఈ రోజు ఎన్నో అవకాశాలు ఆ మహనీయుడి వలన కలిగినప్పటికినీ, వారు ఆశించిన స్థాయిలో మనం ముందుకు పోలేకపోయామన్నారు. ఏ సదుపాయాలు లేని రోజుల్లో వారు విదేశీ విద్యను అభ్యసించి విదేశాల్లో మన్ననలు పొందడం వారి యొక్క బహుముఖ ప్రతిభకు నిదర్శనం అని మంత్రి అన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదరికం లేని సమాజానికి కృషి చేస్తున్నారన్నారు. డా బి ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి సంక్షేమ వసతి గృహాలలో, గురుకుల పాటశాలల్లో డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటుచేయడంతో పాటు వచ్చే విద్యా సంవత్సరం నుండి వారి జీవిత చరిత్ర విద్యార్దులకు తెలిసేలా పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. నేడు రాష్ట్రంలో సంక్షేమ వసతి గృహాలలో, గురుకుల పాటశాలల్లో సంస్కరణలతో పాటు వసతులకు పెద్ద పీట వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా సన్న బియ్యాన్ని సరఫరా చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఎస్.సి., ఎస్.టి అట్రాసిటి కేసుల బాధితులకు దీర్ఘకాలికంగా పెండింగ్లో వున్నటు వంటి నిధులను 40 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందిని, ఇంకా 20 కోట్ల రూపాయలు బకాయలు ఉన్నాయని, మే నాటికి పూర్తిగా నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని మంత్రి తెలిపారు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు మాట్లాడుతూ, ఒంగోలు కలెక్టరేట్ లో మహనీయులు డా. బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాల సంతోషం, విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘాలకు అభినందనీయమన్నారు. ఈరోజు రాజ్యాంగం అమలు జరుగుచున్నదంటే ఆ రోజు డా. బి. ఆర్ అంబేద్కర్ ముందు చూపుతో వ్రాసిన రాజ్యాంగం వల్లనే అని అన్నారు. అలాంటి పెద్దల ఆశయాలను మనమంతా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగు రావాలన్న ఉద్దేశ్యం, లక్ష్యంతో డా. బి. ఆర్ అంబేద్కర్ ఎంతో కృషి చేసారని, వారి స్ఫూర్తితో నేడు రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. లిడ్ క్యాప్ చైర్మన్ మాణిక్య రావు మాట్లాడుతూ డా. బి. ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో ఉద్యోగులు, సంఘాలు ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి మండల ఎంఇఓ బత్తుల నాగేంద్రవదన్, పల్నాడు జిల్లా డిఆర్ఓ మురళి, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, ఎస్.సి కార్పోరేషన్ ఈ డి అర్జున్ నాయక్, ఆర్ఐఓ ఏ.సైమన్ విక్టర్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు సి.హెచ్ కిరణ్ కుమార్ రెడ్డి, ఏపీఎన్జీఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కూచిపూడి శరత్ బాబు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యకులు ఈదర విజయ భాను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి. సునీల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్షులు జూపల్లి రాజు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దళిత ఉద్యోగుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు, వివిధ దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ మాధవ స్వామి ఆలయ ధర్మకర్తగా బెల్లంకొండ శ్రీనివాసరావు





**పొదిలి, పెన్ పవర్ మార్చి 14**

తురిమెళ్ళ గ్రామంలోని శ్రీ లక్ష్మీ మాధవ స్వామి ఆలయ ధర్మకర్తగా తెలుగుదేశం నాయకులు, బెల్లంకొండ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు నియమితులయ్యారు ఈ మేరకు ఆయన శుక్రవారం నాడు ఆలయ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, తురిమెళ్ళ గ్రామ సర్పంచ్ మాద సుభద్ర, మాజీ సర్పంచ్ నారి శెట్టి వీరమ్మ, కంభం మండల తెలుగుదేశం అధ్యక్షులు తోట శ్రీనివాసులు, రాచర్ల మండల టిడిపి అధ్యక్షులు కే యోగానంద్, దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ నాగమల్లేశ్వరరావు, రిటైర్డ్ ఎం ఈ ఓ బెల్లంకొండ నాయుడు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి తోపాటు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నేడే కొండేపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం

**పొన్నలూరు పెన్ పవర్ మార్చి 14:**

ఐఓసీఎల్ ఎదురుగా ఉన్న దామచర్ల సత్య కార్యాలయం నందు సాయంత్రం 3 గంటల సమయంలోకొండేపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరగుతుందని ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మాత్యులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారు. కావున పొన్నలూరు మండలంలోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్,యూనిట్ క్లస్టర్ ఇన్చార్జిలు తప్పక ఈ కార్యక్రమంలో పాల్గొనాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చు

## పదవ తరగతి విద్యార్థుల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు








**పెద్ద దోర్నాల పెన్ పవర్ మార్చి 14**

కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యారాలు అనసూయ దేవి తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి విద్యార్థుల వార్షికోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు ఈ సమావేశానికి అధ్యక్షత అధ్యక్షత నాగమూర్తి వహించారు నాగమూర్తి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో ఈ కార్యక్రమం సాగింది. కార్యక్రమం ప్రార్థనాగీతంతో ప్రారంభమై, విద్యాదేవత సరస్వతి విగ్రహానికి ఘన నివాళులర్పించడం ద్వారా భక్తిశ్రద్ధలతో ప్రారంభమైంది. అనంతరం ఉపాధ్యాయుడు నాగమూర్తి ప్రేరణాత్మక గీతాన్ని ఆలపించి, విద్యార్థుల మనోభావాలను ఉత్తేజపరిచారు.ఈసందర్భంగా ఉపాధ్యాయుడు శ్రీనివాసులు మాట్లాడుతూ, “జీవితంలో నిజమైన హీరోలుగా ఎదగాలంటే, తల్లిదండ్రుల కష్టాలను అర్థం చేసుకుని, కృషి మరియు పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి” అని అన్నారు. ఆయన ప్రసంగం విద్యార్థులకు గొప్ప ప్రేరణగా తీసుకొని అత్యున్నతవిద్యావంతులుగా ఎదగాలని కోరారువిద్యార్థినీ విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా తమ ప్రతిభను ప్రదర్శించారు. నృత్యాలు, పాటలు, నాటక ప్రదర్శనలు వేదికపై సందడి చేశాయి. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అతిథులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారుఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అనూష దేవి, ఉపాధ్యాయులు నాగమూర్తి, విజయ మాణిక్యం, శివకుమారి, ప్రేమ్ చందు, పోలయ్య, ఆవులయ్య, పి. రామా నాయక్, ఆర్. రామా నాయక్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై, కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.ఈ వార్షికోత్సవం ద్వారా విద్యార్థులలో జ్ఞానం, నైపుణ్యం మరియు సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడాలని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

# ప్రమాదకరంగా మట్టిదిబ్బ.. పట్టించుకోని అధికారులు?



**వేటపాలెం, పెన్ పవర్, మార్చ్ 14**

వేటపాలెం మండలం చల్లారెడ్డి పాలెం పరిధిలో ఉన్న కుందేరు నుండి బైపాస్ వెళ్లే మార్గంలో అధికారులు పైప్ లైన్ మరమ్మత్తుల కోసం గుంట తీసి మట్టిని రోడ్డు వెంబడి దిబ్బల వేయడంతో ప్రమాదకరంగా మారింది. రాత్రి ద్విచక్ర వాహనదారులు మట్టిదిబ్బ కనపడక ప్రమాదాల బారిన పడ్డారు. కనీసం ఈ రహదారిలో వీధిలైట్లు లేకపోవడం వలన అధికారుల నిర్లక్ష్యం తమకు శాపంగా మారిందని పలువురు వాహన చోదకులు ఆరోపిస్తున్నారు. ఏదైనా జరగరాని ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత అంటూ వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# బాధితులకు అండగా సీఎం సహాయనిధి



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 14:**

బాపట్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో బాపట్ల పట్టణం లోని అర్హులైన 6 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన చెక్కులను లబ్ధిదారులకు బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అందించారు బాపట్ల పట్టణం దగ్గుమల్లివారి పాలెంకి చెందిన దాసరి మురళి కి రూ. 1,01,707/- బాపట్ల పట్టణం రైలు పేటకి చెందిన షేక్ మస్తాన్ వలి కి రూ. 74,398/బాపట్ల పట్టణం ఇమ్మడిశెట్టి వారి పాలెం కి చెందిన ఇమ్మడిశెట్టి మురళీకృష్ణ కి రూ. 56,365/- బాపట్ల పట్టణం చిల్లర గొల్లపాలెంకి చెందిన ఆవుల వెంకటేశ్వర్లు కి రూ. 45,000/- జ బాపట్ల పట్టణానికి చెందిన అన్నవరం మాధవరావు కి రూ. 42,000/- జ బాపట్ల పట్టణానికి చెందిన జి హరి ప్రకాష్ కి రూ. 18,000/- మొత్తం కలిపి రూ. 3,37,470/- చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి అని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు, బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు కి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు మందపాటి ఆంధ్రేయ మరియు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జనం గుండెల్లో రలిగిన ఉద్యమం జనసేన

**డిప్యూటీ సీఎం పవన్ ప్రస్తానం నవశకానికి నాంది:**

**అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్:**





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 14:**

పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభకు తరలిన బాపట్ల జనసైనికులు... విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ఉవ్వెత్తున ఎగసిన ఉత్సాహంతో జన సైనికులు యాత్రగా కదిలారు. ఆటుపోట్లను ఎదుర్కొని ఎదురు నిలిచిన తమ నాయకునికి అండగా నిలిచేందుకు ఉక్కు పిడికిలి బిగించారు. శుక్రవారం జనసేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఠాపురంలో నిర్వహించనున్న సభకు బారులు కట్టారు. బాపట్ల జనసేన నాయకులు, అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్ ఆధ్వర్యంలో బాపట్ల నుంచి భారీ సంఖ్యలో జన సైనికులు పిఠాపురం సభకు తరలి వెళ్లారు. తొలుత ఆవిర్భావ దినోత్సవం సభ పోస్టర్ ను విన్నకోట సురేష్, గుంట్టుపల్లి తులసి కుమారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత్మూ ఆయన జనం గుండెల్లో నుంచి నిప్పుకణికలా ఉద్భవించిన పార్టీ జనసేన అని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక పార్టీ పుట్టిన రోజు మాత్రమే కాదని, ఒక ఆశయం, ఒక సంకల్పం, ఒక నూతన శకానికి నాంది పలికిన రోజని చెప్పారు. ప్రశ్నించడానికే పుట్టిన పార్టీ.. పాలించేలా ఎదిగినందుకు గర్వంగా ఉందన్నారు. సమాజంలో నెలకొన్న అసమానతలు, అవినీతి, అన్యాయాలను రూపుమాపడమే జనసేన లక్ష్యమని పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పించడం, రైతులకు న్యాయం చేయడం, మహిళలకు భద్రత కల్పించడం, పేదలకు విద్య, వైద్యం అందించడం కోసం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పని చేస్తున్నారని తెలిపారు. జనసేన పార్టీ కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాదని, ఇది ఒక ఉద్యమమని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసి కుమారి, సురేంద్ర బాపట్ల టౌన్ నాయకులు కారుమూరి అంజనేష్, మదసాని బాలాజీ, దాసరి వినోద్, తిరుమలశెట్టి సాగర్, టీడీపీ నాయకులు భీమా కోటేశ్వరరావు, కామిశెట్టి సాయి, పెద్ది నాగు, జనసేన నాయకులు, కార్యక్తలు తదితరులు పాల్గొన్నారు..





## లీకుల సరిచేత పేరుతో పట్టణంలో

# భారీ గుంతలు...!

**లీకుల సరిచేయడం అంటే ప్రజలకు ఇబ్బందులు కలగజేయడమా ..?**
**రోడ్డు ఎగుడుదిగుడుతో చౌత్రాసెంటర్‌లో పడిపోయిన ఆంజనేయస్వామి విగ్రహం**
**ప్రమాదాలకు కారణమౌతున్న రోడ్లు**







**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 14:**

మున్సిపల్ సిబ్బంది అంతులేని నిర్లక్ష్యం ప్రజలకు ఇబ్బందులు తెచ్చిపెడుతుంది. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో లీకుల పేరుతో తీస్తున్న గోతులు, సరిచేసిన వెంటనే వాటిని సక్రమంగా పూడ్చకపోవడంతో ప్రమాదాలకు తావిస్తుంది. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణంలో వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పడిన లీకులను సరిచేయడానికి మున్సిపల్ ఇంజినీరింగ్ శాఖ కొంతమందికి పనులు అప్పగించారు. ఇంతవరకు బాగానే ఉంది. ఈ విషయాన్ని అందరూ హర్షిస్తారు కూడా. కాని లీకుల పేరుతో రోడ్లను ద్వంసం చేయడం, వాటిని తిరిగి సరైన రీతిలో పూడ్చకపోవడం, రద్దీగా ఉండే రోడ్లను బ్లాక్ చేసి ఇష్టారాజ్యంగా వ్యవహరించటం పరిపాటిగా మారింది.

**లీకుల సరిచేయడం అంటే ప్రజలకు ఇబ్బందులు కలగజేయడమా ..?**

లీకుల సరిజేసే పేరుతో పట్టణంలోని చౌత్రాసెంటర్‌లో సిబ్బంది చేసిన నిర్వాకం ప్రమాదానికి హేతువుగా మారింది. ఇటీవల చౌత్రాసెంటర్ నుంచి రూరల్ పోలీస్ స్టేషన్ కు వెళ్లే మార్గంలో లీకుల ను సిబ్బంది సరిచేశారు. రెండు రోజల పాటు ట్రాఫిక్ ను నిలిపి వేసి మరీ పనులు పూర్తి చేశారు. అనంతరం లీకుల కోసం తీసిన గుంతను సరైన రీతిలో పూడ్చలేదు. ఇందుకోసం తవ్విన రోడ్డును కేవలం గ్రావెల్ పౌడర్ చల్లి వదిలివేశారు. పట్టణంలోని అత్యంత రద్దీ మార్గంలో ఈ విధంగా రోడ్డుపై గ్రావెల్ వేస్టు చల్లి వదిలివేయడంతో అది ఎగుడు, దిగుడుగా తయారై వాహనదారులకు ఇక్కట్లకు కారణమైంది. గురువారం రాత్రి ఇదే మార్గంపై ట్రాక్టర్ల ప్రతిష్ట కోసం ఊరేగింపుగా తీసుకు వెళ్తున్న 12 అడుగుల రాతి ఆంజనేయ స్వామి విగ్రహం కిందపడిపోయింది. అదృష్టవశాత్తు అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అంత బరువైన విగ్రహం ఎవరిపైనా పడి ఉంటే ప్రాణపాయ పరిస్థితులు తలెత్తేవి. ప్రతి రోజూ ఎగుడుదిగుడుగా మారిన ఈ రోడ్డుపై ప్రయాణం కూడా నరక ప్రాయంగా మారింది. గతంలోనూ నూతంగా పైపులైన్లు వేసే క్రమంలోనూ రోడ్లను పగలగొట్టి, పూడి వేశారు. దీంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో గోతులు ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇదే విషయంపై కౌన్సిల్ సమావేశాల్లో కౌన్సిలర్లు పలుమార్లు గళమెత్తడంతో కొన్ని చోట్ల మరమత్తులు నిర్వహించారుఅప్పట్లో నూతన పైపులైన్ల కోసం తీసిన గోతుల్లో పడి పలువురు గాయాలపలయ్యారు.

**ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పే అధికారి ఎవరు ?**

ఒక పనిని చేస్తున్నప్పుడు ఆ పని వల్ల ప్రయోజనం ఎంత ఉందో, నష్టం ఎంత ఉందో అన్న విషయాన్ని అధికారులు బేరిజు వేసుకోవాలి. పై విషయాన్ని గమనిస్తే లీకుల సరిచేయడం, కొత్త పైపులను ఏర్పాటు చేయడం ప్రజలకు ఉపయోకరమైనవే. అయితే ఈ పనులు మరోవైపు ప్రజలకు ఇబ్బందులు కలగజేస్తే ఇందుకు బాధ్యులేవరూ. ? ఈ పనులపై అధికారుల పర్యవేక్షణ ఎందుకు కొరవడింది. ప్రజల ఇబ్బందులను ఎందుకు పరిగణలోకి తీసుకోవడం లేదన్నది ప్రజలను వేధిస్తున్న మిలియన్ డాలర్ల ప్రశ్న. ఈ ప్రశ్నకు సమాధానం చెప్పే అధికారి ఎవరు...?



మున్సిపల్ కమిషనర్
పి శ్రీహరి బాబు...

**60 రోజుల్లో అన్ని గుంతలు మరమ్మతులు పూర్తి చేస్తాం..**

దీనిపై మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు ను వివరణ కోరగా పట్టణంలో 40% శాతం గుంటలు పుడ్చటం జరిగిందని. ఎమ్మెల్సీ కోడ్ నేపథ్యంలో మిగతా గుంటలకు టెండర్లు పిలవడం అల్యాసం మైందని త్వరలో వాటిని టెండర్ లు పిలిచి కాంట్రాక్టర్ లకు పనులు అప్ప చెప్పి 60 రోజులలో అన్ని గుంటలు పూడ్చడం జరుగుతుందని తెలిపారు, ముఖ్యంగా ఎక్కడైనా గానీ మంచినీరు సరఫరా అయ్యే ప్రధాన పైప్ లైన కు లీకులు ఏర్పడిన యెడల మరమ్మతులకు రెండు లేక మూడు రోజులు సమయం పడుతుంది గుంతలను వెంటనే డస్ట్ తో వెంటనే ఫిలింగ్ చేస్తున్నాము కానీ మరమ్మతులు చేసిన ప్రాంతంలో పూర్తి స్థాయి రోడ్డు మరమ్మతులు అనేది రెండు నెలలు సమయం పడుతుంది అని వారు తెలిపారు..







# రేపటినుండి పోలేరమ్మకు సద్దులు

**కందుకూరు పెన్ పవర్ మార్చి 14**

ఈనెల 16 నుండి 22వ తేదీ వరకు కందుకూరు లోని పోలేరమ్మ తల్లికి సద్దులు మహాలక్ష్మి అమ్మకు వడపప్పు 23వ తేదీ కందుకూరు శ్రీ అంకమ్మ తల్లికి పాల పొంగళ్ళు పెట్టుకోవాలని గ్రామ దేవతల వారసత్వ ధర్మకర్త దివి లింగయ్య నాయుడు తెలియజేశారు.

# ఆంధ్రప్రదేశ్ జట్టుకు కాంస్య పతకం

## – ప్రతిభ చాటిన ఆముక్త





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 14**

ఒంగోలు స్థానిక పివిఆర్ గర్ల్స్ హై స్కూల్లో 8వ తరగతి చదువుతున్న ఆముక్త గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో మార్చి 5 నుండి 11 వరకు 2025లో జరిగిన 22వ నేషనల్ విమెన్ టీమ్ చెస్ ఛాంపియన్‌షిప్ 2025లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున విశేష ప్రతిభ కనబరుస్తూ కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఈ విజయంలో కీలక పాత్ర పోషించిన ఆముక్త టోర్నమెంట్‌లో టాప్ బోర్డులో అసాధారణ ప్రదర్శన చేసి ౘ42 ఎలో పాయింట్లు (1910 నుండి) పెంచుకొని 1952 చేరుకుని అందరి మన్ననలు పొందింది. కేవలం 13 సంవత్సరాల వయసులోనే, ఓపెన్ కేటగిరి వయస్సు జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో పోటీపడి మెరుగైన ప్రదర్శన చేయడం ఆమె ప్రతిభను తెలియజేస్తుంది. కింగ్స్ చెస్ అకాడమీకి చెందిన ఆముక్త, కోచ్ సాకేత్, కాకినాడ శిక్షణలో ఈ గొప్ప విజయాన్ని సాధించింది. ఆమె విజయానికి ఇంటర్నేషనల్ మాస్టర్ మెహర్ కూడా కీలక భూమిక పోషించారు. వరల్డ్ లో అండర్ 13వ గర్ల్స్(2025 జనవరి) కేటగిరీలో 11వ ర్యాంక్... జాతీయస్థాయిలో ( 2025 జనవరి) అండర్ 13 గర్ల్స్ ఫస్ట్ ప్లేస్ ను ఆముక్త సాధించినది. జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ ని శుక్రవారం ఆముక్త కలవడం జరిగింది. ఆముక్త ను ప్రశంసించారు. భవిష్యత్తులో ఇంకా మరెన్నో ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. మరిన్ని అంతర్జాతీయ స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆముక్త తల్లి జ్యోతి పాల్గొన్నారు.

## పెరుగుతున్న ఎండలకు పోటీగా రోజురోజుకు పెరుగుతున్న

# రంజాన్ ఉపవాస దీక్ష పరుల సంఖ్య





*అధిక ఉష్ణ తాపాన్ని భరిస్తూ ఉపవాస దీక్షలు కొనసాగిస్తున్న ముస్లింలు. శుక్రవారం నాటికి 13 రోజుల దీక్షలు ముగించిన దీక్షాపరులు. శుక్రవారం జామియా మసీదు ప్రాంగణంలో బ్యాంకు అధికారిగా పనిచేస్తున్న ఒక భక్తుడు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఉపవాస దీక్ష పరులు తదితరులు.*


**కొమరోలు పెన్ పవర్ మార్చి 14**


రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు పోటీగా రంజాన్ ఉపవాస దీక్ష పరుల సంఖ్య కూడా రోజురోజుకు పెరిగిపోతున్నది. ఈ నెల 1వ తేదీన రంజాన్ మాసం ప్రారంభం కావడంతో రెండవ తేదీ నుంచి ముస్లిం సోదర సోదరీమణులు ,చిన్నారులు ఉపవాస దీక్షలు ప్రారంభించారు. ఒకవైపు ఎండ తీవ్రతను, మరోవైపు వడగాడుపులను తట్టుకుంటూ ఉపవాస దీక్షలు కొనసాగిస్తున్నారు. అయితే గతంలో రంజాన్ నెల ప్రారంభంలో ఉపవాస దీక్షపరుల సంఖ్య అధికంగా ఉండేది. రోజులు గడిచే కొద్దీ దీక్షాపరుల సంఖ్య తగ్గుతూ వచ్చేది. అయితే గతానికి భిన్నంగా ఈ ఏడాది ఉపవాస దీక్ష పరుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నది. కొమరోలు లోని జామియా మసీదు పరిధిలో దాదాపు 200 మంది పెద్దలు, మరో 50 మంది చిన్నారులు ఉపవాస దీక్షలో ఉన్నారు. ఇక మహిళలు అధిక సంఖ్యలోనే దీక్షలు కొనసాగిస్తున్నారు. కొమరోలులో మరో రెండు మసీదులు ఉన్నాయి. వాటి పరిధిలో కూడా అధిక సంఖ్యలో ముస్లిం సోదర సోదరీమణులు చిన్నారులు ఉపవాస దీక్షలు చేపట్టి కొనసాగిస్తున్నారు. ఇక మండల వ్యాప్తంగా అల్లినగరం, రెడ్డి చర్ల, పోసు పల్లె ,ఎడమ కళ్ళు, రాజుపాలెం, ముక్తాపురం, దద్దవాడ, నల్లగుంట్ల, పుల్లారెడ్డి పల్లె తదితర గ్రామాలలో కూడా రంజాన్ ఉపవాస దీక్ష పరులు అధికంగా ఉంటున్నారు .కాగా శుక్రవారం కొమరోలు లోని జామియా మసీదు ప్రాంగణంలో బ్యాంకు అధికారి గా పనిచేస్తున్న ఒక భక్తుడు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఆ విందులో కొమరోలు లోని మూడు మసీదుల పరిధిలోని ఉపవాసా దీక్షపరులు తోపాటు మగరిబ్ నమాజులకు హాజరైన భక్తులు కూడా హాజరయ్యారు. కొందరు భక్తులు తమ ఇళ్ల వద్ద ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తుండగా, మరికొందరు అందరికీ సౌకర్యంగా ఉండేవిధంగా జామియా మసీదు ప్రాంగణంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తున్నారు.

# వైభవంగా లక్ష్మీ నరసింహస్వామి రధోత్సవం

## పెద్దఎత్తున పాల్గొన్న భక్తులు







**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 14**

గిద్దలూరు మండలం లక్ష్మీ నరసింహస్వామిబ్రహోత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు అంగరంగ వైభవంగా స్వామి వారి రథోత్సవం నిర్వహించారు . ఉభయ దేవేరులతో కలిసి నరసింహస్వామి ఉత్సావ మూర్తులను ప్రత్యేకాలంకరణలో సుందరంగా అలంకరించిన రథంలో వేంచేపచేసి ప్రత్యేక పూజాది కార్యక్రమాల ను వేదపండితుల వేద మంత్రాలను వల్లిస్తూ ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తుల గోవింద నామ స్మరణలు మార్మోగగా రథం కదిలించసారు. గ్రామంలో భక్తులు స్వామివారి రథానికి వార్లు పోస్తూ కాయాకర్పూరం సమర్పించి మ్రొక్కులు చెల్లించుకున్నారు . స్వామి వారి రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. రథోత్సవం సందర్భంగా కోలాటం, కులుకు భజన, భాజభజంత్రీల, డప్పుల వాయిద్యాల , మధ్య రథోత్సవం వైభవంగా సాగింది. స్వామి వారియాలయాన్ని కాండను విద్యుత్ దీపాలతోసర్వాంగ సూదరంగా అలంకరించారు . దీంతో స్వామివారి కొండ దేదీప్యమానంగా వెలిగి పోతోంది.గిద్దలూరు పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రివ్యూ మీటింగ్ నిర్వహించిన ప్రత్యేక అధికారి





**వేటపాలెం, పెన్ పవర్, మార్చ్ 14**

గతంలో పక్కా గృహాలు మంజూరై వాటిని కట్టుకోలేని ఎస్సీ ఎస్టీ బీసీలకు ప్రభుత్వం అదనంగా ఆర్థిక సహాయం అందజేస్తుందని వేటపాలెం మండల ప్రత్యేక అధికారి రాజ దెబోరా చెప్పారు.ఎస్సీ,బీసీలకు 50 వేల రూపాయల చొప్పున,ఎస్టీలకు 75 వేల రూపాయలు అదనంగా ఇస్తామని శుక్రవారం వేటపాలెంలో జరిగిన పంచాయతీ కార్యదర్శులు,ఇంజనీరింగ్ సహాయకుల సమావేశంలో ఆమె వెల్లడించారు.ఈ విషయమై విస్తృత ప్రచారం గావించి లబ్ధిదారులను చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేష్ బాబు ఈవో ఆర్ డి శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శులు స్థానిక నేతలు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే లక్ష్యం

## ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం –ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 14**

రాష్ట్రంలో పర్చూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలపడమే తన లక్ష్యమని విజనరీ లీడర్ అవార్డు గ్రహీత ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. శుక్రవారం ప్రజా దర్బార్ లో బాగంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అస్తవ్యస్తం గా ఉన్న పాలనను ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిలో పెట్టేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అపార అనుభవం.. విజన్ కలిగిన చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అభివృద్ధి సంక్షేమ దిశగా పనిచేశానన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి చంద్రబాబు యజ్ఞం చేస్తున్నారన్నారు. అహర్నిశలు రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్నారని వివరించారు. చంద్రబాబును స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ పని చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. సీఎం చంద్రబాబు సహకారంతో నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఒక రోల్ మోడల్ గా నిలిపేందుకు కృషి చేస్తానన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందిస్తానన్నారు.

**జజన సేనానికి శుభాకాంక్షలు...**

జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అధినేత , డిప్యూటి సీఎం పవన్ కల్యాణ్, నేతలు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి జనసేన చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో జనసేన కీలకం పాత్ర పోసించిందన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com